COMMUNIST PARTY OF INDIA (MARXIST)
ANDHRA PRADESH COMMITTEE
H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

ప్రచురణార్థం/ప్రసారార్థం : విజయవాడ,

**తేది : 02 సెప్టెంబర్, 2022.**

# సిపిఎస్‌పై కేంద్ర ప్రభుత్వ ప్రతిపాదనను తిరస్కరించాలి.
# ఉపాధ్యాయులపై యాప్‌లను రుద్దొద్దు.

**: సిపిఐ(ఎం)**

రాష్ట్రంలో సిపిఎస్ అమలుకు ఒక యంత్రాంగం ఏర్పాటు చేసి తక్షణమే అమలు చేయాలన్న కేంద్ర ప్రభుత్వ ఒత్తిడికి తలొగ్గద్దని, నష్టదాయకమైన సిపిఎస్ విధానాన్ని తిరస్కరిస్తూ కేంద్రంపై ఒత్తిడి తేవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని సిపిఐ(ఎం) రాష్ట్ర కమిటి డిమాండ్ చేస్తున్నది. సిపిఎస్ రద్దు కోసం ఉపాధ్యాయులు, ఉద్యోగులు చేస్తున్న ఆందోళనకు సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నది.

లక్షలాది మంది ఉద్యోగులకు నష్టం కలిగించే కేంద్ర ప్రభుత్వ ఆదేశాలపై ఇప్పటి వరకూ రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోవడం గర్హనీయం. కేంద్రం కోరినట్లుగా 2019 నుండి రాష్ట్ర ప్రభుత్వ 10% వాటాను చెల్లించకుండా దాని స్థానంలో ఒపిఎస్‌ను పునరుద్ధరించాలి. ఎన్నికల్లో ఇచ్చిన వాగ్ధానం మేరకు సిపిఎస్‌ను రద్దు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని సిపిఐ(ఎం) డిమాండ్ చేస్తున్నది.

రాష్ట్రంలో ఉపాధ్యాయులపై బలవంతంగా ఇంటిగ్రేటెడ్ యాప్‌ను రుద్దడాన్ని సిపిఐ(ఎం) తీవ్రంగా వ్యతిరేకిస్తున్నది. వ్యక్తిగత ఫోన్లలో డౌన్‌లోడ్ చేసుకోవాలని ఉపాధ్యాయులపై ఒత్తిడి తేవడాన్ని తక్షణం విరమించుకోవాలి. ఉపాధ్యాయులను వేధించడం వల్ల చదువు చెప్పడంపై కేంద్రీకరణ తగ్గుతుందని ప్రభుత్వాన్ని హెచ్చరించింది. ఉపాధ్యాయ సంఘాలు డిమాండ్ చేస్తున్నట్లుగా ప్రభుత్వమే ప్రతి స్కూల్‌లో డివైజ్‌లను ఏర్పాటు చేయాలి. ఉపాధ్యాయుల సొంత స్మార్ట్ ఫోన్లలో ప్రభుత్వ యాప్‌ను ఇన్‌స్టాల్ చేసుకోవడం వల్ల వారి ప్రైవసీకి, వ్యక్తిగత డేటాకు నష్టం వాటిల్లే ప్రమాదం ఉన్నది. ఇది ఏమాత్రం భద్రతను ఇవ్వదు. దీనిపై సాంకేతిక పరమైన గ్యారెంటీలు లేకుండా కొన్ని బడా కార్పొరేట్ ఐటి కంపెనీల మాటలు నమ్మి ఈ యాప్‌ను బలవంతంగా రుద్దడం సరైంది కాదు. కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం దీనిపై పునరాలోచించి స్కూళ్ళలోనే డివైజ్‌లను ఏర్పాటు చేయాలని కోరుతున్నది. దీనికి రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక కారణాలు చూపడం హాస్యాస్పదం.

**(వి.శ్రీనివాసరావు)**
రాష్ట్ర కార్యదర్శి